# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, సెప్టెంబర్ 13, 2023 | పేజీలు :




### క్షేత్రస్థాయిలో పర్యటించిన
## సందీప్‌కుమార్ సుల్తానియా

**వరంగల్, సెప్టెంబర్ 12, మనం ప్రతినిధి :** రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే లు జిల్లాలోని గీసుకొండ మండలంలో కోనాయిమాకుల, గంగాదేవి పల్లి, చెన్నారావుపేటలలో ఎస్‌హెచ్‌జి మహిళ సంఘాలకు లోన్లు మంజూరు చేసి వివిధ గ్రామైక్య సంఘాలకు ఆర్థిక సహాయంతో ఆరాధన ఎంటర్‌ప్రైజేస్, మగ్గం వర్క్, బట్టల షాపు, సానిటరీ నాప్ కిన్ తయారు చేసే మిషన్, కంప్యూటర్ ద్వారా బ్లౌజ్ డిజైన్ షాపులను ప్రారంభించారు. గీసుకొండ మండలంలో కోనాయిమాకుల సానిటరీ నాప్ కిన్ తయారు యంత్రం పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మెంబర్ రమ మాట్లాడుతూ మిషన్ విలువ 15 లక్షలు కాగా బ్యాంక్ లింక్ 2 లక్షల రూపాయలు మంజూరు చేయగా అందుకు గాను నెలకు 30 వేల రూపాయలు ఆదాయం వస్తుందని, ఈ సానిటరీ నాప్కిన్ తయారీలో 5 గురు మందికి ఉపాధి అవకాశాలు లభించాయని వారు అన్నారు. సానిటరీ నాప్కిన్స్ తయారీ విధానము చాలా నాణ్యమైనదని పర్యావరణహితమైనదని, ఆరోగ్యవంతమైనదని దీని మార్కెట్ ధర 36 రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని వారు మహిళ సంఘం సభ్యురాలు వివరించారు. సామాన్య మహిళలకు అందుబాటులో ఉండే ఉత్పతిని పెంచి మహిళల ఆరోగ్యాని కాపాడుకోవాలని మహిళ సంఘం సభ్యురాలు వివరించారు. అనంతరం మరియపురం గ్రామాన్ని సందర్శించి మదర్ మదర్ తెరిసా గ్రామయిక సంఘం 35 మంది మహిళలకు కుట్టు శిక్షణ పెంచడం జరిగిందని ఇంకాను 258 మందికి శిక్షణ ఇచ్చుటకు ప్రణాళికలు నిర్ణయించడం జరిగిందని మరియాపురం సర్పంచ్ అల్లం బాల్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలలో శిక్షణ పొందిన మహిళలకు అవకాశం వస్తుందని మహిళా గ్రూపుల ద్వారా వారి కుటుంబ పోషణకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం మరియాపురం -మిగతా 2లో



### స్మార్ట్ రహదారుల ఏర్పాటు
## త్వరితంగా పూర్తి చేయండి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-గవిచర్ల ఎక్స్ రోడ్ నుంచి కరీమాబాద్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు జరుగుతున్న పనుల పురోగతి పరిశీలన**

**వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** స్మార్ట్ రహదారుల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి నగరంలోని గవిచర్ల ఎక్స్ రోడ్ నుండి కరీమాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు మూడు కిలోమీటర్ల మేర కొనసాగుతున్న స్మార్ట్ రోడ్ పనులను మేయర్ గుండు సుధారాణి 42, 41 వ డివిజన్ల పరిధిలోని రంగశాయిపేట ఆర్య హాస్పిటల్ జంక్షన్ వద్ద, ఉర్సు రోడ్డు వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించారు. రహదారికి మధ్యలో ఉన్న గ్యాప్ లను, -మిగతా 2లో





## మహిళ సంక్షేమంకోసం ప్రభుత్వం పెద్దపీట

**-ఎమ్మెల్యే రాజయ్య**



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** తెలంగాణా మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నాడని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆరోగ్య మహిళా పథకం ద్వారా పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానల్లో ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 57 ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే అనేక రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించనున్నట్లు వేల్లడించారు. అంతకు ముందు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల నియామక పత్రాలను పంచాయితీ కార్యదర్శులకు -మిగతా 2లో

## డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో జిల్లా సెర్ప్ సమీక్ష



**వరంగల్, సెప్టెంబర్ 12, మనం ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం డిఆర్‌డిఓ అధ్వర్యంలో జిల్లా సెర్ప్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకాడే, డిఆర్‌డిఓ సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో సెర్ఫ్ టీమ్ లు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయని వారి పనితీరును అభినందించారు.మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవడమే కాకుండా వాళ్ళు ఉన్నతంగా ఎదిగి వాళ్ళ ఆలోచన సరళి మారి, వారి దృక్పథాలు మారి, ఉన్నతంగా ఎదిగి పదిమందిని మార్చే దిశగా పనిచేస్తున్నారని వారన్నారు. జీరో నుండి హీరో అయ్యారని వారిని అభినందించారు. ఓరుగల్లు మహా సమైక్య ద్వారా 466 మంది మహిళా సభ్యులు మూడు కేంద్రపాలిత ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులు డయోడమన్, -మిగతా 2లో

### స్మార్ట్ రహదారుల ఏర్పాటు

# త్వరితంగా పూర్తి చేయండి

**మొదటి పేజీ తరువాయి...** అసంపూర్తిగా ఉన్న డ్రైన్ లను నిర్మించాలని, స్థానిక ప్రాంత ప్రజలంతా వారు పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నారని కార్పొరేటర్లు తెలియజేస్తున్నారని, ఇలాంటి ఫిర్యాదులు రాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు జరగాలని అన్నారు. ఆయా పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలం నేపద్యంలో ఎలాంటి దుర్ఘటనలు కలుగకుండా గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా రహదారులను తక్షణమే పరిశీలించి అవసరమైన చోట మ్యాన్ హెూల్స్ కు మూతలు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, డిఈ రవికిరణ్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి, స్థానికులు దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రామమూర్తి, మండల పరుశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్డిఓ ఆధ్వర్యంలో జిల్లా సెర్ఫ్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి....** లడఖ్ వంటి దేశాలలో పర్యటించడమే కాకుండా 17 రాష్ట్రాలలో మహారాష్ట్ర, ఒరిస్సా, చండీఘర్ వంటి తదితర రాష్ట్రాలలో ఎంఓయు ద్వారా ఉత్తర భారతదేశంలోని మహిళా సంఘాలకు ట్రైనింగ్ ఇచ్చుటకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఓరుగల్లు మహా సమాఖ్య సభ్యులు వెళ్లడం జరిగిందని వారు అక్కడ రికార్డ్ మెయింటెనెన్స్ మొబైల్ యాప్ పనిచేయటలో శిక్షణ తదితర అంశాల పైన అక్కడ మహిళా సంఘం సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, వారు సొంతానికి ఆదాయం సమకూర్చడంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తెచ్చి పెట్టారని అన్నారు.మహిళలు ఒక్కప్పుడు ఇంటి నుండి బయటకు వెళ్ళడమే కష్టతరంగా ఉండే రోజుల నుండి మహిళలు కేంద్ర పాలిత ప్రాంతాలు,రాష్ట్రాలలో సందర్శించే అవకాశం వచ్చిందని, వారి పిల్లలకు మంచి భవిష్యత్ కు కారణం అవుతున్నారని వారు అన్నారు.ఓరుగల్లు మహా సమాఖ్య ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళ్లి శిక్షణ ఇస్తూ సంఘాల కోసం పనిచేస్తున్న సిఆర్పిలతో జరిగిన ఇంట్రక్షన్ లో వారు హిందీ లగ్వేజ్ లో మాట్లాడే తీరును చూసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల గ్రూపులు చాలా యాక్టివ్ గా పని చేస్తున్నాయని వారి మాటల్లోనే తెలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ పిడి సంపత్ రావు, డిపిఓ కల్పన ఐడిఎం రాజు, మహిళ గ్రామైక్య సంఘాల మహిళలు ఎపిఎం లు, డిపిఎం లు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమంకోసం ప్రభుత్వం పెద్దపీట




**మొదటి పేజీ తరువాయి...** అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపిపి ల ఫోరమ్ అధ్యక్షురాలు గండి మంగమ్మ యాదగిరి, ఎంపిడిఓ సురేందర్ నాయక్, మండల వైద్య అధికారి కర్ణాకర్ రాజు, ఎంపిఓ మల్లికార్జున్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, దిశ మెంబర్ భాగ్యలక్ష్మి, నాయకులు రవి, గట్టగల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# వైజాగ్‌లో బెరాక ప్రార్థన మందిరం ఉజ్జీవ సభ




సెప్టెంబర్ 18న సాయంత్రం 6గంటల నుంచి 9.30వరకు వైజాగ్‌లో బెరాక ప్రార్థన మందింరం ఉజ్జీవ సభ నిర్వహించనున్నారు. ఈ శక్తి వంతమైన ఆరాధనకు పాస్టర్ కాలేబ్, సిస్టర్ షకీనా గ్లోరీ కాలేబ్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ ఆరాధనను పాస్టర్. బి.పాలు, ఆశాజ్యోతి బెరాక సంఘ సభ్యులు అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

### క్షేత్రస్థాయిలో పర్యటించిన

# సందీప్‌కుమార్ సుల్తానియా







**మొదటి పేజీ తరువాయి...** గ్రామపంచాయతీ సందర్శించి మరియపురానికి వచ్చిన అవార్డులను పరిశీలించి వారిని అభినందించారు. గ్రామ పంచాయితీ లో గ్రామ అభివృద్ధి ఫోటో ఆల్బమ్బ్ ను పరిశీలించి గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. ఎంటర్ప్రైజెస్ విలువ 2 లక్షలకు గాను బ్యాంక్ లీకేజీ 1 లక్ష రూపాయల రుణం మంజూరు చేయడం జరిగిందని, అందుకు నెలసరి ఆదాయం 20 వేలు ఉంటుందని పెట్టం వినోద వివరించారు. అనంతరం మగ్గం వర్క్ షాప్ యూనిట్ కాస్ట్ 40 లక్షలు, బ్యాంక్ లింకేజి 20 లక్ష్యాల రుణం మంజూరు చేయడం జరిగిందని, నెల వారి ఆదాయం 20,000 లు ఉంటుందని పోలీస్ విజయ పంచాయితీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా కి వివరించారు.అనంతరం గీసుకొండ గ్రామ పంచాయితీ లో ఏర్పాటు చేసిన ఎస్‌హెచ్‌జి, విఓ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారు చేసే రోజువారీ కార్యక్రమాలను ఒక్కొక్క ఎస్‌హెచ్‌జి గ్రూప్ మెంబర్ ని అడిగి తెలుసుకున్నారు.

గ్రామాలలో తడి పొడి చెత్త ప్రతి ఇంట్లో వేరు చేసి దాని ద్వారా ఎరువు తయారు చేయడమే కాకుండా గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. గుప్పెడు బియ్యం కార్యక్రమంలో ప్రతి ఎస్‌హెచ్‌జి గ్రూప్ మెంబెర్స్ గుప్పెడు బియ్యాన్ని సేకరించి నిరుపేద కుటుంబాలకు డొనేట్ చేయడాన్ని వారు అభినందించారు. నిజమైన సంపన్నులు మీరే అని వారిని అభినందించారు.

సంఘాల అభివృద్ధిలో గ్రామాలలో చదువుకొని పిల్లలను కూడా బడిలో చేర్పించాలని అన్నారు. అనంతరం గంగదేవిపల్లి గ్రామంలో సభ్యురాలు పిఎమ్ఎఫ్ఎమ్ ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించడం జరిగింది.

మహిళా సంఘాల ద్వారా ఏపిఓ చేపట్టిన కార్యక్రమాలపై చర్చించి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. చెన్నారావుపేట మండలంలో రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వారా మహిళా రైతులు 24 లక్షల టర్నోవర్ తో వాటర్ మిలన్, మామిడి, స్వీట్ కార్న్, కూరగాయల బిజినెస్ చేయడం జరిగిందని, ఈ సంవత్సరంలో కోటి 30 లక్షల తో 583 క్వింటాల్ ఎండుమిర్చి కొనుగోలు చేసి ఇతర కంపెనీలకు అమ్మడం జరిగింది. తద్వారా రైతులకు రవాణా, ఆర్పి కమిషన్, గన్ని బ్యాగుల ఖర్చులు మిగిలి రైతులకు ఆదాయం సమకూరిందని వారు అన్నారు. అక్షయా గ్రామీక సంఘం రైతులు వారి పండించిన పంటను మధ్య దళారులకు చేరకుండా నేరుగా రైతులు మార్కెట్ కి తీసుకెళ్ళి అమ్మడం వలన రైతుకు అధిక లాభాలు చేకూరుతాయని వారు అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో దోహదపడుతుందని, మహిళలు చైతన్య వంతులుగా మారి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి సంపత్ రావు, డిపిఓ కల్పన, ఐడిఎం రాజు, ఎస్ఇఆర్పి డైరెక్టర్ ఎన్ రెడ్డి, రజిత, అడిషనల్ పిడి శ్రీనివాస, డిపిఎం లు ఏపీఎంలుసీ లు, సంబదిత విఓ లు పాల్గొన్నారు.

## బొల్లు శ్రీనివాస్ కు తెలుగు వెలుగు విశిష్ట కళా రత్న జాతీయ పురస్కారం




**వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక (స్వచ్ఛంద సేవా సంస్థ) నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూ ఢిల్లీ సౌత్ ఇండియా విభాగం తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ సౌజన్యంతో తెలుగు భాషా దినోత్సవం-2023 సందర్భంగా మహబూబాబాద్ కు చెందిన బొల్లు శ్రీనివాస్ కు చిత్ర కళా రంగం నుండి విశిష్ట కళా రత్న జాతీయ గౌరవ పురస్కారం హైదరాబాద్ లో ఈ నెల 17 న లభించనున్నది. శ్రీనివాస్ కేవలం 10 నిమిషాలలో చూసిన మనుషుల చిత్రాలు గీయుట లో విశేష ప్రతిభ చూపినందుకు ఈ సత్కారం లభించినది అని బాధ్యులు తెలిపారు.

## కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన పలు కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో చేరినవారిలో వేములపల్లి కుమారస్వామి, వేములపల్లి శివకృష్ణ, వేములపల్లి మనోహర్, వేములపల్లి రవికుమార్, నమిండ్ల యాకయ్య, నమిండ్ల నరసయ్య, నమిండ్ల వినోద, మేకల అనిల్, మేకల మొగిలి, మేకల మల్లికాంబ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, ఉప సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు తదతరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు, కాలేజి హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్ పంపిణీ

**-పంపిణీ చేసిన డాక్టర్ అనితా రెడ్డి**



**బాలసముద్రం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అద్యక్షతన హన్మకొండ కలెక్టరేట్ సమీపంలోని రెడ్డి సంక్షేమ సంఘం బాలికల అనాథ పిల్లల కాలేజి హాస్టల్ విద్యార్థులకు, లాంగ్ నోట్ బుక్స్, ఉచితముగా డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేదరికము పిల్లల చదువుకు ఆటంకము కారాదని, వీరికి ఏ ఇబ్బంది కలుగకుండా పుస్తకాలు ఏర్పాటు చేసామని పిల్లలు వినియోగించుకోవాలని చక్కగా చదువుకొని వృద్ధి లోకి రావాలని, ఒక లక్ష్యము పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని, చదువుని ఎప్పుడూ నిర్లక్ష్యము చేయకూడదని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని, చదువుతోపాటు మంచి నడవడిక తో ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు తెలియచేసారు. అనాథ పిల్లల సేవ విశ్వమానవ సేవ అని, విద్యా దానం మహాదానం అన్నారు వీరికి ఏ అవసరమున్నా తోచినమేర సహాయసహకారాలు అందించడానికి తాను ఎప్పుడు సిద్దమేనని అనితా రెడ్డి అన్నారు.డాక్టర్ అనితా రెడ్డి తోపాటు హనుమా రెడ్డి, సునీల్ రెడ్డి, రమేష్ రెడ్డి సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# మేమూ మనసున్న మారాజులమని నిరూపించిన "ఖాకీ" లు

**-అర్ధరాత్రి వేళ గర్భవతిని హాస్పటల్ కు చేర్చి మానవత్వం చూపిన కేయుసి పోలీసులు**



**వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** అర్ధరాత్రి వేళ గర్భవతిని హాస్పటల్ కు చేర్చి మేమూ మనసున్న మారాజులమని కేయూసి పోలీసులు మానవత్వాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే గత కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీకి చెందిన గర్భవతి మహిళ పురిటి నొప్పులతో అర్ధరాత్రి సుమారు 2.30 సమయంలో తన భర్త తో కలిసి హాస్పటల్ వెళ్ళేందుకు వాహనం కోసం ఎదురు చూస్తుండగా అప్పుడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కేయూసి పెట్రోలింగ్ కానిస్టేబుళ్ళు షబ్బీర్, యుగేందర్, వాసు రోడ్డుపై వాహనము కోసం ఎదురు చూస్తున్న గర్భవతి మహిళను గమనించి తక్షణమే స్పందించి ఆమెతో పాటు ఆమె భర్తను పెట్రోలింగ్ కారులో సదరు గర్భవతి మహిళ ను సమయానికి హాస్పిటల్ కు చేర్చిన సంఘటనతో ఖాకీ చొక్క చాటున కరుకు గుండె ఉండదని కారుణ్యం దాగి వుందని వరంగల్ పోలీసులు మరోమారు రుజువు చేశారు. సమయానికి గర్భవతి ని హాస్పటల్ కు చేర్చిన కేయూసి పెట్రోలింగ్ పోలీసులకు సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు గర్భవతిని హాస్పిటల్ లో చేర్పించడంలో చొరవ చూపిన కేయూసి పెట్రో కార్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అభినందించారు.

# కరోనా సమయంలో ఆశా వర్కర్లు చేసిన సేవ మరువలేనిది

**-ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆశా వర్కర్లుకు ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి**
**-ఆశా వర్కర్లకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది**
**-కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారు ఆశా వర్కర్లు కరోనా సమయములో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో వాడ వాడలా తిరుగుతూ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ప్రజలకు సేవ చేసిన ఆశా వర్కర్లు ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సబబు కాదని రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తారన్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశా లకు ఇస్తున్న పారితోషికాలను 18000 వేలు ఫిక్స్డ్ వేతనం పెంచాలని, అదే విధంగా ఆశా లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నాం అని సీతక్క అన్నారు

# బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఆకారపు దేవన్న ఎంపిక

**-పలువురి అభినందనలు**




**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 12. మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఆకారపు దేవన్నకు బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఎంపిక చేసినట్లు బిఎస్ఏ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలియజేసినట్లు వారు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం అట్టడుగు పేదల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తులకు ఈ యొక్క అవార్డు అందజేస్తారని ఇటీవల హైదరాబాదులో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ పత్రాన్ని అందజేశారని వారు తెలిపారు.అక్టోబర్ 15 న 27 రాష్ట్రాలలోని వెయ్యి మంది డెలిగేట్స్ సభలో కవులు కళాకారులు మేధావులు సామాజిక ఉద్యమాలలో పాల్గొన్న అంబేద్కర్ వాదులు వివిధ శాఖలలో పనిచేసినటువంటి అధికారులు మేధావి వర్గాల సభలో ఈ యొక్క అవార్డును అందజేస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో బీఎస్పీ పార్టీ నుండి ఆది నాయకత్వం అవకాశమిస్తే కచ్చితంగా పోటీ చేస్తానని ఈ నియోజకవర్గంలో గతంలో ప్రజల మధ్య పని చేశానని, ప్రజల కోసం పనిచేస్తానని దళిత నియోజకవర్గం అయినా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రానున్న రోజులలో పని చేస్తానని ఆయన తెలిపారు ఈ అవార్డు వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అవార్డు కోసం నా కోసం వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నాతో పాటు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షులు ఎంఎం గౌతం కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి జిలకర రవికుమార్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఆకారపు దేవన్నకు జాతీయ అవార్డు రావడం సంతోషమని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలలోకి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు ప్రజల మధ్య ఉండే నాయకునికి ఎప్పుడు గౌరవప్రదమైన అవార్డులు వస్తాయని అవార్డులతో మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు .

## జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ "పెద్ది స్వప్న" జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది



**నర్మెట్ట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** మంచి పౌష్టికాహారం తీసుకున్నప్పుడే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతాదేవి తెలిపారు. పౌష్టికపోషక వారోత్సవాలలో భాగంగా మండలంలోని హనుమంతపూర్ అంగన్వాడి సెంటర్లో మంగళవారం గర్భిణీ స్త్రీలు బాలింతలు, కిషోర్ బాలికలకు పౌష్టికాహార లోపంతో కలిగే నష్టాలను వివరించారు పండ్లు ఆకుకూరలు రాగి జావా మునగ ఆకు కిచిడి చిరుధాన్యాల వంటలవంటలవలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల విజయ నరసయ్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం సునంద, అంగన్వాడీ టీచర్లు మమత, సంధ్యారాణి, సుజాత, రజిత, జయలక్ష్మి, ఆశాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ను ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీ లు, ప్రభుత్వ అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్ పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆరూరి



**వరంగల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** విదేశీ పర్యటన ముగించుకొని తెలంగాణకు తిరిగి వచ్చిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి వర్యులు కెటిఅర్ ని బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# కాంగ్రెస్ నుండి పది ముస్లిం మైనార్టీ కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

### -పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ నుండి పది మంది ముస్లిం మైనారిటికి చెందిన కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వీరికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ముస్లిం కుటుంబాలు మహమ్మద్ రహీం పాష ఆధ్వర్యంలో మెహరున్నిసా, జహీనా, సయ్యద్ హుస్సేన్, సోని, గౌసియా, సర్వర్, చాంద్ పాషా, రహీమ్, ఖాదర్ తదితరులు బిఆర్ఎస్ లో చేరినారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, సొసైటీ డైరెక్టర్ వేములపల్లి సునీత, క్లస్టర్ ఇంచార్జ్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బిఅర్ఎస్ పార్టీ ఉమెన్ వింగ్ నాయకులు కుందనపెల్లి శైలజ, వేములపల్లి దమయంతి. బొప్పిడి పూర్ణచందర్రావు, నాగార్జున రెడ్డి ఓర్చు రవి, గంగాపురం అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన కొలిపాక సతీష్




**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ని ట్రైనింగ్ కమిటీ చైర్మన్ గా ఏఐసీసీ పొన్నం ప్రభాకర్ ని ట్రైనింగ్ కమిటీ చైర్మన్గా నియమించడం సంతోషదాయకమన్నారు నియమించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా హుస్నాబాద్ లో మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జి కొలిపాక సతీష్ నీలా శ్రవణ్ కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో కొలిపాక సతీష్ మాట్లాడుతూ ఏఐసిసి కమిటీ పొన్నం ప్రభాకర్ ను గుర్తించడం సంతోషదాయకమన్నారు పార్లమెంటులో తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం ఆయన ప్లే కార్డులు పట్టుకొని చాంబర్ ముందు తెలంగాణ జేయంటూ అనేకమార్లు తమ గలాన్ని విప్పాడని అన్నారు. పార్లమెంటు లోనే కాదు కరీంనగర్లో కూడా ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన పున్నం ప్రభాకర్ రానున్న ఎన్నికలలో కూడా తప్పకుండా విజయం సాధిస్తాడని అక్కడి ప్రజలు ఆయనను ఆదరిస్తారని సతీష్ అన్నారు. ఈ ప్రాంతంలో కూడా పున్నం ప్రభాకరు గతంలో అనేకసార్లు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి అనేకమంది నాయకులను తయారుచేసిన వ్యక్తి అని కొనియాడారు.

# అంగన్వాడీ టీచర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** అంగన్వాడీ టీచర్లు భీమదేవరపల్లి మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని వారికి మద్దతు ఇచ్చిన పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్ భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు జేజమ్మ ని సమస్యలు అడిగి తెలుసుకొని అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ చేస్తా అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పసి పిల్లలకు రావలసిన నిధులను మళ్లించి అంగన్వాడి కేంద్రాలు కనీసం బిల్డింగ్ లేకపోవడం వారికి ఫుడ్ మెటీరియల్స్ కూడా లేకపోవడం, అంగన్వాడీ టీచర్లకు జీతాలను పెంచి ఆయాలకు కూడా జీతాలు పెంచి మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ ప్రాసెస్‌తో అంగన్వాడి టీచర్ల ను ఇబ్బంది పెడుతూ ఒక గ్రామం నుంచి ఇంకో గ్రామానికి పోవడం కూడా ఇబ్బంది పడుతున్నారు. ఒక ఏజ్ లిమిట్ లేదు, జీతాలు కూడా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ప్రతి ఒక్కరికి 10 లక్షల హెల్త్ కార్డు ను కేటాయించాలి ఒక్కొక్కరికి 20 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి, గ్రామ సర్పంచ్ ల ఎంపీపీ, జడ్పీటీసీ ల పెత్తనం ఉండనివ్వకుండా వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని రాబోయే రోజులల్లో అంగన్వాడి టీచర్లకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి ఉప్పుల కుమార్ స్వామి, బొల్లంపెల్లి శ్యామ్, బండారి కర్ణాకర్, మోలుగు సంపత్, పత్తిపెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయండి



**కాజీపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా ను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత హోటల్లో జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్ళు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది. రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో రాష్ట్ర మంత్రి తారక రామారావు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్లు పరిష్కారం చేయాలని అన్నారు. 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, రచయిత రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యు వెంకట నరసయ్య, సురుగు రాజేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన చెర్లపాలెం కాంగ్రెస్ నాయకులు

**-హనుమాండ్ల ఝాన్సీ సొంత గూటికి చిల్లు**

**-పాలకుర్తిలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ లోకి వలసలు వెల్లువలా వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతూనే ఉన్నారు తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న హనుమాండ్ల ఝాన్సీ సొంత గ్రామం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారంతా పాలకుర్తిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మంగళవారం గులాబీ కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు ఈ విషయాన్ని గ్రహించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకమంది నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నా వారి సొంత గ్రామం నుంచే అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతుండటమే ఎందుకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ ల తోనే భవిష్యత్తు ముడిపడి ఉందని మంత్రి తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన వాళ్లందరికీ తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బి ఆర్ఎస్ పార్టీ విజయం కోసం పనిచేయాలని వారికి సూచించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపట్ల ఆకర్షితులమై తాము బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు భవిష్యత్తులో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయానికి పాటు పడతామని వారు ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లు చేరిన వారిలో చెర్లపాలెం కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎద్దు మల్లయ్య, మంచ బిక్షం, గజ్జి యాకయ్య, గాజు ఉప్పలయ్య, ఎద్దు అయిలయ్య, ఎద్దు వెంకన్న, ఎద్దు వెంకన్న (టైగర్), చెవుల వెంకన్న, చెవుల రమేష్, చెవుల సురేష్, మంచ శీను, మంచ రాములు, మంచ వెంకన్న, ఎద్దు కొమురయ్య, జక్కుల రాజమల్లు, ఎద్దుల లింగరాజు, జక్కుల వెంకన్న, గజ్జి నరసయ్య, గజ్జి అరువయ్య, మంచ శ్రీను, సంపెట్ట సూరి, నక్క యాదగిరి, నక్క మహేందర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల బైండోవర్

**అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్న కాంగ్రెస్ నాయకులు**




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీసులు బైండోవర్ చేసారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఎన్ని బయ భ్రాంతులకు గురిచేసినా భయపడేది లేదని, అక్రమ అరెస్టు లను కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. చెన్నారావుపేట మండలంలో కొన్ని వేల మంది రైతులకు పంట నష్టం చెక్కులు అందలేదని, అధికారులు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కయి కేవలం బిఆర్ఎస్ వారికే ఎక్కువ శాతం పంట నష్ట పరిహార చెక్కులు రాయించుకున్నారని అన్నారు. ఎంతో మంది రైతులు పంట నష్టపోయి దిగాలు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతుల ఉసురు ఈ ప్రభుతమత్వానికి తగులుతుందని అన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ కి బుద్ధి చెప్పడానికే సిద్ధం అయ్యారని అన్నారు. పంట నష్టపోయిన రైతులను పారదర్శకంగా పార్టీలకు అతీతంగా ఆదుకోవాలని కలెక్టర్ చొరవ తీసుకొని మోసం చేసిన వ్యవసాయ అధికారుల పైన న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. బైండోవర్ అయిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, లక్క విజేందర్ ఉన్నారు.

## మైనార్టీలకు రూ లక్ష సాయం రెండో దశ త్వరలోనే ప్రారంభం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** తెలంగాణలోని నిరుపేద మైనార్టీలకు రూ లక్ష ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే. 100 శాతం సబ్సిడీతో ఈ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది మొదటి దశలో భాగంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 19 వ తేదీన 10 వేల మంది మైనార్టీలకు రూ లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది ప్రభుత్వం. ఈ క్రమంలో రెండో దశ ప్రారంభానికి కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది, రెండో దశకు ప్రభుత్వం ఇప్పటికే రూ 153 కోట్లు కేటాయించింది. ఈ ఆర్థిక సాయం పంపిణీనికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మైనార్టీలకు రెండో దశ ఆర్థిక సాయం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 120 మంది లబ్దిదారులను ఎంపిక చేసి ఆర్థిక సాయం అందిస్తున్నారు. తొలి దశలో 10 వేల మంది లక్ష రూపాయాల చొప్పున రూ 100 కోట్లు పంపిణీ చేశారు.

## రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులకు ఆర్డర్ అందించిన ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్



**నర్మెట్ట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** ప్రభుత్వం ఇటీవల జెపిఎస్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులుగా ఆదేశాలు జారీ చేయడంతో నర్మెట్ట మండలములో పనిచేస్తున్న జెపిఎస్ కార్యదర్శులు వంశీ, సుఖేష్, కళ్యాణి, రిజ్వాన్, గిరి లకు మంగళవారం ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్, ఎంపీఓ అరవింద్ చౌదరి, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు గా ఆర్డర్ కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 32

**-50 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం**




**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఊరుగొండ గ్రామం దామెర మండలం హనుమకొండ జిల్లాకు చెందిన పగడాల చంద్రమౌళి జ్యోతి దంపతుల కుమారుడు పగడాల సుమన్ పుట్టినరోజు సందర్భంగా పగడాల సుమన్ సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారుల కోసం 25 కేజీల బియ్యం హనుమకొండ జిల్లా రెడ్డికాలనీ లో ఉన్న అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న వారికోసం 25 కేజీల బియ్యం, రైస్ బ్యాగ్ చాలెంజ్ - 32 భాగంగా 50 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, వనం హరీష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, బిటుకూరి యాకయ్య, భావన, జ్యోతి, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, ఊరటి రవికుమార్, తూనం రాము, ఎస్కె ముస్తఫా, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

# పోషణ మాసంపై అవగాహన సదస్సు



**పరకాల, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** పరకాల మండలం నాగారం గ్రామంలో అంగన్వాడీ సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు అంగన్వాడి నాగారం సెక్టార్ ఆధ్వర్యంలో మహిళా సమైక్య సమావేశం నందు పోషణ మాస అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తినే తిండి కలుషితం వలన చిన్న వయసులోనే అనారోగ్య పాలు అవుతున్నారని ఇంటి పరిసర ప్రాంతాల్లో ఆకుకూరలు కూరగాయల చెట్లు పెంచుకొని కృత్రిమంగా పెంచుకున్న వాటిని తినాలని అన్నారు గర్భిణీలు బాలింతలు పసిపిల్లలు అంగన్వాడీలలో అందించే కృత్రిమ ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని టీకాలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కంకణాల ప్రసన్నారాణి, కలకొండ రమాదేవి, చిట్టి రెడ్డి కవిత, మద్దెల శ్రీలత, మహిళా సమైక్య సంఘ సిఏ లు శారద శంకర్, మహిళా సమైక్య సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

### సంస్థకు పెట్టిన పెట్టుబడి బ్యాంకు ఖాతాలో

# జమ చేసిన వడ్డి ఐనా ఎక్కువ వచ్చేది

**-రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా...**

**-రైతులను సమన్వయం చేస్తూ ముందుకు పోవాలి..**

**-రైతులకు దలారి వ్యవస్థ లేకుండా వారధిగా సంస్థ నిలవాలి**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** గ్రామీణ పేదరిక నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆశాజ్యోతి మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు సాధించిన విజయాలను రైతు ఉత్పత్తిదారుల సమైక్య పనితీరును, రైతు ఉపకరణాల అద్దె కేంద్రాన్ని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే లు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలంలో మహిళా సంఘాల సభ్యులకు అడుగు దూరంలో అన్ని సేవలు అనే కార్యక్రమంలో విల్ఇ సెంటర్లను 2016 లో మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించగా ఎస్‌బిఐ, సెర్ప్ వారి సౌజన్యంతో నడుస్తున్న సెంటర్ ను, బ్యాంకు లింకేజీ, సిఐఎఫ్, స్త్రీనిధి, రుణాల ద్వారా 4 లక్షల రూపాయలతో కుసుమ కళ్యాణి ఎంబ్రాడినరీ మిషన్ ను ప్రారంభించడం జరిగింది. మేకల సరిత రుణాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందిన విధానంను రాష్ట్ర అధికారులకు తెలియజేయడం జరిగింది. అక్షయ ఎఫ్‌పిఓ ద్వారా జరిగిన లావాదేవీలు కోటి 40 లక్షల వ్యాపారం నిర్వహించగా 4,33,415 ఆదాయం సాధించగా, అద్దె కేంద్రం ద్వారా 24 లక్షల టర్నవర్ సాధించి 9 లక్షల 46 వేల ఆదాయం సమకూర్చుకోవడం జరిగిందని ఎఫ్ పి ఓ అధ్యక్షురాలు సృజన తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజు సిహెచ్‌సి ప్రారంభించిన గుర్తుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది.

అనంతరం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ సంస్థకు పెట్టిన పెట్టుబడి బ్యాంకులో వేసిన వడ్డి అన్నా అధికంగా వచ్చేదని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల రుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి సాధించడంలో సంస్థ విఫలం అయిందన్నారు. రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా, లాభాలలో రైతులకు వాటలు పంచే విధంగా, రైతుల యొక్క పంటలకు మంచి ధరలు కొనుగోలు చేయాలాన్నారు.

మండలమంతా రైతులు రైతు కుటుంబాలతో నిండి ఉన్నదని, రైతు ఉపకరణా లను విరివిగా వినిమయంలోకి తీసుకురావడం ద్వారా భారీ లక్ష్యాలను సాధించవచ్చున్నారు. దీని ద్వారా మరిన్ని ఉపకరణాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావచ్చని ఆ దిశలో జిల్లా అధికారులు, సిబ్బంది, రైతులకు సంబంధించి అన్ని రకాల శాఖలు సమన్వయంతో భారీ లక్ష్యాలు సాధించడం చాలా సులభం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారులు వైఎస్ రెడ్డి, రజిత, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ కుండే మల్లయ్య, ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, వివిధ మండలాల నుండి వచ్చిన ఏపిఎంలు శ్రీను, కిషన్, కృష్ణమూర్తి, కిరణ్ మండలాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, నెక్కొండ, రాయపర్తి, పర్వతగిరి, సంగం, మండలాల సిబ్బంది పాల్గొన్నారు.



### కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 12 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**దుగ్గొండి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** దుగ్గొండి మండలం చాపలబండ గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 12 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సాయి ప్రకాష్, కుమారస్వామి, హరీష్, చందు, చంటి, రుషి, శ్రీధర్, హరీష్, ఉదయ్, ప్రవీణ్ కుమార్, అభి, రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశవరరావు, కంచెరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు తదతరులు పాల్గొన్నారు.

### సమన్వయంతో ముందుకు సాగాలి

**-ఎమ్మెల్యే చల్లా**

**-పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ప్రకటించిన ప్రభుత్వం**



**పరకాల, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. చైర్మన్ గా నిప్పాని హైమావతి, వైస్ చైర్మన్ గా మారపెల్లి నందం, కమిటీ సభ్యులుగా నల్ల రాజిరెడ్డి, దేవునూరి సతీష్ కుమార్, ఐలు రమేష్, కూనాటి శ్రీధర్ రెడ్డి, తిప్పారపు వీరేశం, గుండెబోయిన రాజు, పోచంపల్లి రఘుపతి, అడప రాజు, తిప్పర్తి ప్రశాంత్, ఈర్ల పాప ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్కెట్ ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని కోరారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** ఖాదర్ పేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేడిద దయాకమ్మ అరిగెల ఎల్లమ్మ ల కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది వీరి వెంట డివిజన్ నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఎంపీటీసీ ధారావత్ శ్రీను, ఉప సర్పంచ్ కొనుకటి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్, వార్డు సభ్యులు ఎరుకల రాజ్ కుమార్, తోట రమేష్, అరిగెల రాజు, కోఆప్షన్ సభ్యులు నిలిగొండ రవీందర్, నాగేల్లి సాంబయ్య పాల్గొన్నారు